స్థాపితం : 1930 LONGEST LIVING NEWSPAPER IN TELUGU JOURNALISM
స్థాపకుడు : నెల్లూరు వెంకట్రామానాయుడు జీవప్రదాత : నెల్లూరు శ్రీరామమూర్తి




# జమీన్ రైతు




సంపుటి : 78 సంచిక 16 20-4-2007 శుక్రవారం 16 పేజీలు విడి ప్రతి : రూ. 5/-

# సంకెళ్లలో సిఎం

ముఖ్యమంత్రి మెడకు పాము వలె చుట్టుకుంది మంత్రివర్గ విస్తరణ సమస్య. అట్లనే వదలి పెడదామంటే వూపిరాడేటట్లు లేదు; వదిలించుకుందామని చూస్తే, పడగ విప్పి కాటు వేస్తానని భయపెడుతున్నది. ఎందువల్లనో రాజశేఖరరెడ్డికి రోజులు బాగా లేవు; అధిష్టానం చీకాకు ఎక్కువైపోయింది. ముక్కుకి తాడు వేయజూస్తున్నారు. ప్రతి పనిలో వేలు పెట్ట చూస్తున్నారు. తప్పులు వెతుకుతున్నారు. దోషిగా నిలబెట్టజూస్తున్నారు. అసమ్మతి వాణికి చెవి ఇస్తున్నారు. చాడీలు వింటున్నారు. ఏ ముఖ్యమంత్రికైనా ఇది ఎంత తల పోటో చెప్పనవసరం లేదు. కానీ అధిష్టానం మీద విష ప్రచారాలు నిర్భయంగా జరిపిస్తున్నారు. సీనియర్ నేత జి.వెంకటస్వామి బహిరంగంగానే ముఖ్యమంత్రిని తిట్టి పోస్తున్నాడు. ఇంత మంది ఎమ్పీలు ఒక్కసారిగా శత్రు శిబిరంలో చేరడం విచిత్రమైన విషయం. అధిష్టానం నుంచి అందిన సంకేతాల వల్లనే వారిలో ఈ విపరీత ధోరణి కన్పిస్తున్నదని పరిశీలకుల అభిప్రాయం.

రాష్ట్రంలో కూడా అసమ్మతీయుల నోరు పెద్దదై పోతున్నది. నెల క్రితం వరకు పి.జనార్ధనరెడ్డి, మర్రి శశిధర్‌రెడ్డి తప్ప మరొకరు మాట్లాడే వారు కారు. ఇప్పుడు వారితో చాలా మందే గొంతు కల్పుతున్నారు. ఉప్పునూతల పురుషోత్తంరెడ్డి నేరుగా సోనియాగాంధీ వద్దకే వెళ్లి, రాష్ట్రంలో పరిపాలన దారుణంగా తయారయ్యిందని, ముఖ్యమంత్రికి పరిపాలన చేత కావడం లేదని, ఇట్లానే వదిలి పెడితే రేపటి ఎన్నికలకు కాంగ్రెస్ పరిస్థితి హీనాతి హీనంగా కాబోతుందని ఫిర్యాదు చేశాడు.

ఈ వాతావరణంలో మంత్రి వర్గ విస్తరణ జరపడం అంటే కోరి కొరివితో తల గోక్కోవడం క్రిందనే లెక్క కానీ తప్పేట్లు లేదు. విస్తరణ ఏ మాత్రం ఆలస్యం చేసినా ఎమ్మెల్యేలు తిరుగుబాటు చేసే ప్రమాదం కన్పిస్తున్నది. కనీసం 100 మంది ఎమ్మెల్యేలు మంత్రి పదవుల కోసం ఆశపడుతున్నారు. వారి సంఖ్యను తగ్గించడానికి కొన్ని మార్గదర్శక సూత్రాలు అమలు ప్రవేశ పెట్టాడు ముఖ్యమంత్రి. అధిష్టానమే వాటిని నిర్దేశించిందని నమ్మించడానికి దిగ్విజయ్‌సింగ్ చేత ప్రకటన చేయించాడు. మొదటిసారిగా ఎమ్మెల్యేలుగా గెలిచిన వారికి అవకాశం లేదు అన్నది వాటిలో ఒకటి. ఈ సూత్రం పాటిస్తే ఒకే దెబ్బకు 89 మంది ఎమ్మెల్యేలు రంగం నుంచి నిష్క్రమిస్తారు. శాసన మండలికి ఛాన్స్ లేదని ప్రకటింప చేసి, మరొక పది మందిని ప్రక్కకు నెట్టివేశారు. ఇంత వరకు బాగానే వుంది. అయితే ఇదే మార్గదర్శక సూత్రాలలో, సీనియర్లకు స్థానం ఇవ్వాలని దిగ్విజయ్ సింగ్ చేసిన సూచన మాత్రం ముఖ్యమంత్రికి గొంతులో పచ్చి వెలక్కాయ వలె పడింది. సీనియర్లు అంటే పిజెఆర్, మర్రిశశిధర్‌రెడ్డి, ఉప్పునూతల పురుషోత్తమరెడ్డి, చనుమోలు వెంకటరావు, దగ్గుపాటి వెంకటేశ్వరరావు, పీలేరు రామచంద్రారెడ్డి, డిఎల్.రవీంద్రరెడ్డి, వరదరాజులురెడ్డి, దేవినేని నెహ్రూ, గాదె వెంకటరెడ్డి వంటి వారంతా పరిశీలనకు వస్తారు. పిజెఆర్‌ను ఎట్టి పరిస్థితులలోనూ తప్పించే వీలు దొరకదు. చంద్రబాబు తొమ్మిదేళ్ల పాలనలో సగం రోజులు పార్టీ భారం మోసిన వాడు పిజెఆర్. ఆయన్ను మంత్రివర్గంలోకి తీసుకోవడం కంటే తాను ముఖ్యమంత్రి పదవి నుంచి తప్పుకోవడం క్షేమం అన్నది వైఎస్ భావన. క్యాబినెట్ సమావేశాలలో జగన్‌కు భూమి ఇచ్చినా, వెనక్కు తీసుకుని వేలం పెట్టినా, హైదరాబాద్ పరిసరాలలో వందల కోట్ల విలువ చేసే భూములను తమ వారికి ధారాదత్తం చేస్తున్నా క్యాబినెట్ సమావేశాలలో నోరెత్తి అభ్యంతరం చెప్పే వారు లేరు. పిజెఆర్ వంటి వారు క్యాబినెట్‌లో వుంటే ఆ ఆటలు సాగవు. అది వైఎస్‌కు ఎంత మాత్రం ఇష్టం లేదు.

తరువాయి 14వ పేజీలో

## మరదలు పెట్టిన ముహూర్తం

మంత్రివర్గ విస్తరణకు ఏప్రెల్ 26తేదీ శుభ ముహూర్తమని జోతిష్య పండితులు నిర్ణయించినట్లు తెలుస్తున్నది. ముఖ్యమంత్రి తోడల్లుడు సుబ్బారెడ్డి సతీమణి ఈ ముహూర్తం పెట్టించారట. ఒంగోలు దగ్గరలోని ఒక గ్రామంలో వారి కుటుంబానికి గురువుగా వ్యవహరించే స్వామీజీ ఒకరు చాలా మంది జ్యోతిష్యులతో సలహా పడి ఈ తేదీ నిర్ణయం చేశారని తెలుస్తున్నది. ముఖ్యమంత్రికి జాతకాలు, జ్యోతిష్యాల మీద పెద్దగా నమ్మకం లేకపోయినా, ఆయన కుటుంబం మాత్రం వాటికి పట్టింపు ఇస్తుందని చెప్తారు. కుటుంబ శ్రేయస్సు కోరి నిర్ణయించిన ఈ ముహూర్తాన్ని ముఖ్యమంత్రి కాదనలేక పోవచ్చునని ఆంతరంగికుల అంచనా.

మనసు విరిగి పోయినట్లు కనిపిస్తున్నది. ఇది వరకటి వలె ముఖ్యమంత్రి చెప్పే మాటలు విని, ఇచ్చే కప్పం అందుకుని, శభాష్ అని వెన్ను తట్టి పంపే పరిస్థితి అసలే లేదు.

మరొక ప్రక్క ఢిల్లీలో కాంగ్రెస్ ఎమ్పీలందరూ ముఠా కట్టారు. కేంద్ర మంత్రి జైపాల్‌రెడ్డి వారికి తన ఇంట్లో చోటు కల్పిస్తున్నాడు. నిప్పు ఎగదోస్తున్నాడు. దాసరి నారాయణరావు, పనబాక లక్ష్మి, పురంధరేశ్వరి కూడా అదే కోవలో పయనిస్తున్నారు. మధుయాష్కి, రాయపాటి సాంబశివరావు, వి.హనుమంతరావు, సర్వే సత్యనారాయణ వంటి వారంతా ముఖ్యమంత్రి

# నెల్లూరుకు నోఛాన్స్!

మంత్రివర్గ విస్తరణ అంటూ జరిగితే, అందులో నెల్లూరు ప్రమేయం ఎంత వరకు అన్నది ప్రశ్న. మంత్రివర్గ ప్రస్తావన వచ్చినప్పుడల్లా మొదటగా విన్పించే పేరు ఆనం రామనారాయణరెడ్డిది. గత మూడేళ్లుగా అందు కోసం ఆయన చూస్తున్న ఎదురు చూపులు చకోర పక్షిని మించి పోయాయి. నెల్లూరు జిల్లాలో మంత్రి పదవికి తానొక్కడినే అర్హుడిని అన్నది ఆయన భావన. జిల్లా రాజకీయాలలో ఆనం కుటుంబానికే అగ్రాసనం అన్న భ్రమ వారిలో ఎప్పుడూ వుంటుంది. ఎన్నిసార్లు ఎదురు దెబ్బలు తగిలినా అది చెరిగి పోవడం లేదు. దానితో పాటు, ముఖ్యమంత్రికి వైఎస్‌కు తన కంటే సన్నిహితులు మరెవ్వరూ లేరన్నది మరొక వాదన. నెల్లూరులో వైఎస్ స్వంత మనిషిగా వున్న తనను ఇంత కాలం వరండాలో కూర్చోబెట్టడం సహించరాని విషయమని వాపోతూ వుంటారు. ఇప్పుడు విస్తరణ అంటూ జరిగితే తనకు గ్యారంటీ అనే నమ్మకంలో వున్నారాయన. ముఖ్యమంత్రి తనను నిరాశ పరచడు అనే ఒకే ఒక్క అభిప్రాయంతో ఏర్పరచుకున్న విశ్వాసం ఇది. తనకు మంత్రి పదవి వచ్చినట్లే భావిస్తూ, అధికారులకు ఆ మేరకు



ఆశ నిరాశేనా?

తరువాయి 14వ పేజీలో






# వారేవా... ఏమి రాజకీయం!

ఉదయగిరి నియోజక వర్గంలో రాజకీయాల తీరు పార్టీల కంటే వ్యక్తులకే పరిమితమై పోతోంది. ప్రధాన రాజకీయ పక్షాలైన తెలుగుదేశం, కాంగ్రెస్‌లోని ధోరణులు దీనికి అద్దం పడుతున్నాయి. పదవులతో నిమిత్తం లేకుండా మేకపాటి సోదరులు నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీపై గుత్తాధిపత్యం వహిస్తుండగా ఆ పార్టీకి చెందిన ద్వితీయ శ్రేణి నాయకులు కొందరు అలక వహించడం అధికార పార్టీని ఇబ్బందుల్లో నెట్టింది. ఎస్ఎఫ్‌సి డైరెక్టర్ అంకినవల్లి ఓబుల రెడ్డి, సీతారాంపురంలో దుగ్గి రెడ్డి గురవా రెడ్డి, పిసి అల్లూరు రాజుతో పాటు మరి కొందరు ఛోటామోటా నాయకులు పార్టీ నాయకత్వంతో విభేదించారు. అయితే 13వ తేది జరిగిన కార్యకర్తల సమావేశంలో ఎమ్పీలు మాగుంట శ్రీనివాసులురెడ్డి, మేకపాటి రాజమోహన్ రెడ్డిల సమక్షంలో తమ సాధకబాధకాలన్నీ వారు నెమరు వేసుకొని ఒకే తాటి పైకి వచ్చి చివరికి ఎమ్మెల్యే నాయకత్వానికి జై కొట్టారు. అయితే ఇప్పటికే తెలుగు దేశం పార్టీలోని కంభం, మాదాల వర్గాలు ఎమ్మెల్సీ ఎన్నికల్లో మరింత రోత పట్టాయి. జానకిరాం జేబులోని తురుపుముక్కలా వున్న కామేపల్లి వెంకటరత్నం, బొందర రఘురామిరెడ్డి లాంటి బిత్తాపాకి రాజకీయవేత్తలు ఎమ్మెల్సీ ఎన్నికల్లో మాదాల మనోభీష్టానికి వ్యతిరేకంగా పనిచేశారు. తెలుగు దేశంలో బలమైన నాయకుడిగా వున్న మాజీ ఎమ్మెల్యే విజయరామిరెడ్డి తనకు పోటీగా ప్రత్యామ్నాయ రాజకీయ సమీకరణలు జరుగుతుండడం పట్ల తీవ్ర అసహనంతో వున్నారు. కంభంకు రానున్న ఎన్నికల్లో టిక్కెట్టు వచ్చే అవకాశం లేదన్న వదంతులు కూడా ఆ పార్టీ శ్రేణుల్లో గందరగోళం సృష్టిస్తున్నాయి. స్థానిక సంస్థల ఎన్నికల్లో గుర్తించదగ్గ స్థాయిలో బలం పెంచు కొన్న తెలుగు దేశం ఇప్పుడు వర్గ రాజకీయాలతో వెనుకబడి పోవడాన్ని ఆ పార్టీ శ్రేణులు జీర్ణించుకోలేకున్నాయి.

**ఉదయగిరి నాయకులకే చెల్లింది**

### వింత హారన్లు

వాహనాలు వెళ్లేటప్పుడు ఎవరైనా అడ్డొచ్చినప్పుడు, గమనించకుండా వెళ్తున్నప్పుడు హారన్లు మోగిస్తారు. మోటారు సైకిళ్లు, స్కూటర్లు, కార్లు, బస్సులు, లారీలకు హారన్లు వాడుతుంటారు. ముఖ్యంగా కొందరు ద్విచక్ర వాహనదారుల్లో ఈ హారన్లపై మోజు ఎక్కువై వికృత శబ్దాలను హారన్లుగా బిగించుకొంటున్నారు. నగరాల్లో గతంలో కొంతమంది ద్విచక్ర వాహన

తారవ 14వ పేజీలో

# లంచమిస్తే స్పాట్ డ్యూటీ

ఎంత తీసినా కుక్క తోక వంకరన్న సామెత జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో పనిచేసే వుద్యోగులకు అచ్చు గుద్దినట్లు సరిపోతుంది. చిన్న పనికి కూడా డిఇవో కార్యాలయంలో లంచమిస్తేనే గాని కాగితం కదలడం లేదు. ఏడవ తరగతి, పదవ తరగతి నామినల్ రోల్స్ ఇచ్చేందుకు ఎప్పటి మాదిరిగానే పాఠశాలల స్థాయిని బట్టి వసూళ్లు జరిగాయి. చిన్న స్కూల్ అయితే 500 రూపాయలు, పెద్ద స్కూల్ అయితే రెండువేల రూపాయల చొప్పున దండారు. పదవ తరగతి ఇన్విజిలేషన్ డ్యూటీ వేయను సైతం మామూళ్ల

**డిఇవో ఆఫీసు గబ్బు గబ్బు**

వసూలు చేసిన సిబ్బంది స్పాట్ వాల్యుయేషన్ డ్యూటీలు వేయడంలోనూ తమ హస్తలాఘవం చూపారు. చింతారెడ్డిపాళెం ప్రాథమికోన్నత పాఠశాలలో పనిచేసే ఒక టీచర్ ఈ వ్యవహారానికి బ్రోకర్‌గా వ్యవహరించి టీచర్లందరి వద్ద మామూళ్లు వసూలు చేసి తన హవా కొనసాగించాడు. డిఇవో కార్యాలయాన్ని గాడిలో తెచ్చే విషయంలో జిల్లా విద్యాశాఖాధికారి భార్గవ పూర్తిగా విఫలమయ్యారన్న విమర్శలు వినవస్తున్నాయి.

# ఇతనో నీచ గురువు!

గతంలో సమాజానికి మార్గదర్శనం చేసి వుత్తమ పౌరులను తయారు చేసే టీచర్లలో ఎక్కువ శాతం మంది రకరకాల అవలక్షణాలతో చెడిపోతున్నారు. నీచ, నికృష్ట పనులకు పాల్పడుతున్నారు. కొడవలూరు మండలం టపాతోపు పాఠశాలలో టీచర్‌గా పనిచేసే చింతల ఫిలోమాన్ (50) ఇంకాస్త ముందడుగు వేసి చిన్నప్పటి నుంచి తన దగ్గరే పెరుగుతుండిన 15 ఏళ్ల గిరిజన బాలికను బెదిరించి అనుభవించి తల్లిని చేశాడు. గురువుల పరవు వీధిపాలయ్యేలా చేశాడు. రామన్నపాళెంకు చెందిన ఇండ్ల రమణయ్య కుమార్తె వాణిని తన ఇంట్లో పెట్టి చదివిస్తానని ఐదేళ్ల ప్రాయంలో తీసు కెళ్లాడు ఫిలోమాన్. ఐదవ తరగతి వరకు రాజుపాళెంలోనే చదివించి ఇంట్లో పనులు చేయించేవాడు. ఆరవత రగతికి ముత్తుకూరులోని గురుకుల పాఠశాలలో చేర్పించాడు. ఏడవ తరగతిలో వయసుకు రాగానే సెలవులకు రాజుపాళెంకు వచ్చిన సమయంలో రాసలీలలు మొదలెట్టాడు. కత్తిపెట్టి బెదిరించి కోరిక తీర్చుకొనేవాడట. వాణి ఈ అఘాయిత్యాన్ని భరించలేక తల్లికి చెబితే ఆమె అయ్యోరు అటువంటి వాడు కాదని చెప్పేసరికి వాణి గొంతు మూగబోయింది. ఫిలోమాన్ భార్యకు ఈ సంగతులన్నీ తెలుసట. ఆమె ముత్తుకూరు గురుకుల పాఠశాలలో పనిచేస్తుండేది. పదవ తరగతి ఫెయిల్ అయిన వాణిని ట్యూషన్ పేరుతో ఇంట్లోనే పెట్టుకొని పశువాంఛ తీర్చుకోవడంతో ఆమె గర్భవతి కావడం బిడ్డకు తల్లి కావడం జరిగిపోయింది. 9తేది రాజుపాళెంలోని బాలసుబ్రహ్మణ్యం హాస్పిటల్‌లో వాణి పురుడు పోసుకొంది. దీనికి గాను ఫిలోమాన్ 500 రూపాయలిచ్చి ఇంటికి తాళం వేసి పరారయ్యాడు. ఫిలోమాన్ రాజుపాళెంలో కోటీశ్వరుడు. ఓ చర్చి పాస్టర్ కూడా నట. మరి ఈ పను లేమిటో? గిరిజన బాలికకు జరిగిన అన్యాయం విషయంలో జిల్లా గిరిజనాభివృద్ధి అధికారి, పోలీసులు ఏమి చేయి పెట్టారు. చివరికేం చేస్తారో వేచి చూడాలి.

**పెంచిన బాలికనే తల్లిని చేశాడు**

### ఇందిరమ్మపై నిర్లక్ష్యం

గ్రామాలలో మౌలిక సదుపాయాల కల్పన కోసం వుద్దేశించిన ఇందిరమ్మ పథకం విషయంలో అధికారుల నిర్లక్ష్యం జాస్తిగా వుంది. జిల్లా పడమటి భాగంలో వున్న ఉదయగిరి ప్రాంతంలో ఇందిరమ్మ పథకం లబ్దిదారుల ఎంపిక కోసం అధికారులు గ్రామసభలు నిర్వహించారు. వీటిలో పక్కా ఇళ్లు, పెన్షన్ల కోసం అర్హులను గుర్తించడం మినహా

తారవ 14వ పేజీలో



కీ॥శే॥ బోగొల్లు నారాయణరెడ్డి గారు
నిర్యాణం : 23.4.1995 పన్నెండవ వర్ధంతి :23.4.2007

సంస్మరణ

మా తండ్రి
బోగొల్లు నారాయణరెడ్డి గారి
పన్నెండవ వర్ధంతి సందర్భంగా
వారి పవిత్ర ఆత్మకు
శాంతి చేకూరాలని ఆశిస్తూ...

బి.మోహన్‌రెడ్డి
Architect & Engineer
Mohan Architects (P) Ltd., Chennai.
ఫోన్: 24510157
మరియు
కుటుంబ సభ్యులు

# స్వతంత్ర పార్కులో నానా చండాలం

నెల్లూరు నగర ప్రజలు సాయం కాల సమయంలో ఆహ్లాద వాతావర ణంలో సేద తీరేందుకు ఆధునీకరించిన స్వతంత్ర పార్కులో పేకాట జోరుగా సాగుతుంది. ఈ పార్కులో చెట్ల మాటున ఆకతాయిలు బయట నుంచి మద్యం తెచ్చుకొని సేవిస్తూ పేకాట

**ఇటీవలే ఆధునీకరించిన నెల్లూరు స్వతంత్ర పార్కు పేకాట, మద్యంతో పాటు గంజాయి సేవించే ఆకతాయిలకు స్వర్గధామంగా మారింది.**

ఆడు తున్నారు. దీంతో సాయంకాలం పార్కుకు సేద తీరడానికి వచ్చేవారు ఆకతాయిల మూలంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పేకాట ఆడుతూ, మద్యం గంజాయి సేవించే వారిని ఎవరైనా ప్రశ్నిస్తే వారిపై తిరగబడి అసభ్యకరంగా మాట్లాడడం, దౌర్జన్యం చేయడం వంటి పనులు చేస్తున్నారు. పార్కు నిర్వహణ బాధ్యతలను మునిసి పల్ కార్పొరేషన్ అధికారులు చూస్తున్నా పార్కులో సరైన వాచ్‌మెన్‌ను నియమిం చక పోవడంతో పార్కులో ఆకతాయి లదే రాజ్యమయ్యింది. గాంధీబొమ్మ సమీపంలోని వివిధ టీఅంగళ్ళు,



స్వతంత్ర పార్కులో చతుర్ముఖపారాయణం.

షాపుల్లో పనిచేసే వారు ఈ పార్కుకు వచ్చి వాచ్‌మెన్‌కు ఎంతో కొంత నగదు ముట్టచెప్పి ఉదయం నుంచి పొద్దు పోయే వరకు ఇక్కడే పేకాట ఆడుతూ మద్యం సేవిస్తుంటారు.

అంతేకాకుండా పార్కుకు వచ్చే ప్రజలు కూర్చొనేందుకు ఏర్పాటు చేసిన అరుగులు, చిన్నపిల్లలు ఆడుకోవడం కోసం ఏర్పాటు చేసిన ఊయలలో ఊగు తుండడంతో అవి పాడై పోతున్నాయి. ప్రతిరోజు మధ్యాహ్నం మూడు గంటల నుంచి రాత్రి 8గంటల వరకు స్వతంత్ర పార్కులోకి ప్రజలను అనుమతించాలి. అయితే వాచ్‌మెన్ అవినీతికి పాల్పడు తుండడంతో ఉదయం నుంచే ఆకతా యిలు మద్యం సేవిస్తూ పార్కులో దర్శనమిస్తుంటారు. మునిసిపల్ కార్పొ రేషన్ అధికారులు స్పందించి పార్కులో ఆకతాయిలు ప్రవేశించకుండా కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం వుంది. లేకుంటే గతమెంతో ఘనమైన స్వతంత్ర పార్కు పరవు పెన్న పాల వ్వడం ఖాయం.

# ఆదర్శప్రాయుడు సుబ్బారావు

మరణించే వరకు ప్రతి ఒక్కరికీ శరీరంపై మమకారం వుంటుంది. శరీరంలో ఎక్కడైనా చిన్న గాయమైనా విలవిల్లాడి పోతారు. ఎవరికైనా ప్రాణం మీదకు వచ్చి రక్తం ఇవ్వాల్సి వస్తే వెనుకాముందు చూసేవారు; ఒకటికి నాలుగుసార్లు ఆలోచించేవాళ్లు అనేక మంది మనలో వున్నారు. అలాంటిది ఒకటి కాదు రెండు కాదు ఏకంగా 32 సార్లు రక్తదానం చేసి



ఎందరికో ప్రాణదానం చేశారు నెల్లూరు నవాబుపేటకు చెందిన యంద్రపాటి వెంకటసుబ్బారావు. క్విజ్ మాస్టర్‌గా పేరు ప్రఖ్యాతులు గడించిన సుబ్బారావు రక్తదాతగా పదిమందికీ సహాయపడినా ఆయనలోని సేవాతత్పరత ఊర కుండలేదు. ఇంకా ఏదో చేయాలన్న తలంపు ఆయన్ను వేధిస్తుండేది. కంటి చూపు కోల్పోయి చీకటిలో మగ్గుతున్న ప్రజలకు వెలుగు దివ్వెలు ప్రసాదించా లని తలచి తన మరణానంతరం కళ్లు తీసుకోమని నేత్రదాతల సంస్థకు ప్రమాణ పత్రం వ్రాసిచ్చారు. అంత టితో ఊరుకోక మరణానంతరం తన దేహాన్ని మెడికల్ కళాశాల తీసుకోవ చ్చని రాసిచ్చిన వ్యక్తి సుబ్బారావు. రెండు కళ్లను మాదరస్ ఐ హాస్పిట ల్‌కు, శరీరాన్ని పినాకినీ దేహ సమర్ప కుల సంస్థ ద్వారా నారాయణ మెడికల్ కళాశాలకు ఇచ్చేవిధంగా వ్రాతపూర్వక హామీని కుటుంబ సభ్యుల సహకా రంతో అందజేయడం జరిగింది. నా నేత్రాలు ఇద్దరు అంధులకు చూపునిస్తే

**నెల్లూరు నవాబుపేటకు చెందిన సుబ్బారావు 32సార్లు రక్త దానం చేశారు. మరణాంతరం కళ్లు, దేహ దానం చేసిన నిస్వార్థ జీవి.**

నా దేహం ఎందరో భావి వైద్యులకు అధ్యాపకునిలా ఉపయోగపడడం కంటే సంతోషించదగిన విషయం మరొకటి లేదంటున్నారు సుబ్బారావు గారు. మానవ కళ్యాణానికి తన దేహం ఉప యోగపడుతుందన్న ఆలోచన వచ్చి నప్పుడల్లా హృదయం వుప్పొంగుతు న్నట్లు సుబ్బారావు చెబుతున్నారు. నేత్రా లను దానం చేసే స్థాయికి సమాజంలో కొందరు ఎదిగినా దేహ సమర్పణ విష యం ఇంకా వెనకడుగు వేస్తున్న తరు ణంలో సుబ్బారావు గారి త్యాగనిరతి ప్రశంసనీయం.



## చీరకట్టే బెస్ట్



సాదువుగా బట్టలు ధరించే హీరోయిన్లలో సెలీనాజైట్లీ ఒకర్తె. ఈ మధ్య కాలంలో ఆమె కురచ దుస్తులు ధరించి ఎక్కువ చిత్రాల్లో నటించింది. రెడ్, షకలక బూమ్ బూమ్ చిత్రాల్లో సెలీనా రెచ్చిపోయి తన అందాలను ప్రదర్శించింది. అయితే ఎంత కురచగా దుస్తులు వేసుకొన్నా స్త్రీకి అందాన్నిచ్చేది చీరకట్టే అంటోంది సెలీనా. "నేను స్త్రీని" అని స్త్రీకి అనిపించాలంటే చీర కట్టుకొంటే చాలు. అందాలను రెట్టింపు చేసే శక్తి ఆత్మవిశ్వాసంలోనే వుందని ఢంకా బజాయించి చెబుతుంది. బెంగాలీ వంటకాలనే తెగ ఇష్టపడే సెలీనా అందాల రాణిగా పేరు తెచ్చుకోవడంలో ఎన్నో లాభాలున్నాయని చెబుతుంది. దీనివల్ల మాడలింగ్, సినిమాలు, షోలు, యాంకరింగ్ వంటి అవకాశాలు కుప్పతెప్పలుగా వచ్చి పడతాయి. సన్నబడాలంటే మంచినీళ్లు బాగా తాగాలి. ఉత్సాహంగా గడపాలంటే నీరెండలో సాగర తీరంలో ఏకాంతంగా గడపాలి. హాట్‌గా కనిపించాలంటే చీరకట్టాలని చెబుతున్న సెలీనా ఎటువంటి కాస్ట్యూమ్స్‌లోనైనా నటించడానికి అభ్యంతరం లేదంటుంది.

## కరీనా కలల రాకుమారుడు

కపూర్ల కుటుంబానికి చెందిన కరీనాకపూర్ సినీరంగ ప్రవేశం గ్లామర్ పాత్రలతోనే జరిగింది. ఇప్పుడు నటించేందుకు ప్రయత్నిస్తుంది. ప్రేక్షకులకు గుర్తుండిపోయే పాత్రలు చేయలేకపోయానన్న భావన కరీనాలో ఎక్కువగా వుంది. బాయ్‌ఫ్రెండ్ షాహిద్‌కపూర్‌తో పబ్లిక్‌గా ముద్దుల పెరేడ్‌లో పాల్గొని వార్తల్లో వ్యక్తయిన కరీనా తన ప్రియుని కోసం ఏదైనా చేయను సిద్ధమంటోంది.



ప్రస్తుతం నేను నవ్వుతూ, తుళ్లుతూ ఆనందంతో జీవించడానికి కారణం షాహిద్. కలల్లో నేను ఊహించుకొన్న రాకుమారుడు అతనే. గతంలో షాహిద్ ఎప్పుడూ ఏదో ఒకటి సీరియస్‌గా ఆలోచిస్తూ మౌనంగా వుండేవాడు. నా సహచర్యం వల్ల అతని ప్రవర్తన పూర్తిగా మారిపోయింది. అతను కూడా నాలాగే సరదాగా మాట్లాడుతున్నాడు. మేమిద్దరం పెళ్లి గూర్చి తొందరపడడం లేదు. జరగాల్సిన సమయంలో అది జరుగుతుంది. నా భర్త గర్వించేలా జీవించాలన్నది నా ఆశయం. గృహిణి అయ్యాక సినిమాలు మాని పిల్లా పాపలతో హాయిగా కాలక్షేపం చేస్తానంటుంది.

## మనం మారాలి



నటునిగా విభిన్న పాత్రల్లో కనిపించే కమలహాసన్ భారతదేశంలో ముఖ్యంగా దక్షిణాదిలో చిత్రాలు తీసే పద్ధతి మారాలంటున్నాడు. ఇది సలహా కాదు, సంకల్పం. పడికట్టు పరిస్థితులలో విసుగెత్తి వేస్తున్న వెర్రికేక. ఇలా తీస్తేనే సినిమా. అలా చేస్తేనే నటన అనే సంకెళ్ల నుంచి బయట పడాలి, తప్పదు. అసలు సినిమాలో పాటలు వుండకూడదంటాను. పాటల్నీ, సినిమానీ వేరు చేయాలి. మన హీరోలు - డాక్టర్, ఇంజినీర్, ప్రొఫెసర్, లాయర్ పాత్రల్లో కనిపిస్తారు. డాక్టర్ మొదలుకొని లాయర్ వరకు పాత్రలన్నీ పాడతాయి. స్టెప్స్ వేస్తాయి. ఒకప్పటి వాణిజ్య పరిమితుల దృష్ట్యా హీరో హీరోయిన్లు ఆటపాటలతో కృత్రిమంగా అలరించాల్సి వచ్చేది. అప్పటి పరిస్థితి వేరు. మార్కెట్లు పెరిగాయి. ఒక ప్రాంతం... ఒక భాష అని కాకుండా వివిధ భాషల వారు, విదేశాల్లో సైతం భారతీయ సినిమాలు చూస్తున్నారు. ప్రయోగాలకు కొత్త ఆలోచనలకు ఇది అనువైన సమయమని చెప్పుకొచ్చారాయన.

## ఎవరితోనైనా రెడీ



చూడచక్కని అందగత్తె అయినా నమితకు తెలుగులో అవకాశాలు లేకుండా పోయాయి. అయితే తమిళ సినీరంగం ఆమెను బాగానే ఆదరిస్తుంది. బాగా పొడవుండటం ఆమెకు మైనస్ పాయింట్ అని కొంతమంది భావన. అయితే దీన్ని నమిత కొట్టి పారేస్తుంది. హీరో సన్నగా వున్నా, లావుగా వున్నా, పొడవైనా, పొట్టయినా అతనికి తగ్గట్లు నన్ను నేను మలచుకుంటా. హీరోలకు మీ ఎత్తు సమస్య కదా అని చాలామంది నన్ను అడుగుతుంటారు. దానికి నేను కాదు అని చెబుతుంటా. ఎటువంటి హీరోకైనా నా రూపం సరిపోతుంది. ఫలానా వాళ్లకైతేనే నేను సరిపోతాననేది ఏమీ లేదు. మొదట్లో సీనియర్ హీరో సత్యరాజ్ సరసన చేశా. ఇప్పుడు విజయ్, జీవన్ వంటి యువ హీరోలతో చేస్తున్నా. దీన్నిబట్టి ఈ ఫీల్డ్‌లో నా ఫ్లెక్సిబిలిటీని నిరూపించుకున్నాను. ఒళ్లు దాచుకోకుండా నమిత నటిస్తుంది కాబట్టి ఆమెకు అవ కాశాలు వస్తున్నాయనేది విమర్శకుల మాట.

## ప్రేమ ఎంత మధురం



గ్లామర్ పాత్రలు పోషించనంటూనే గ్లామర్‌గా కనపడే హీరోయిన్ భూమిక. సత్యభామ షూటింగ్ గ్యాప్‌లో పిచ్చాపాటీగా మాట్లాడింది. సినిమాల్లోకి వస్తానని ఎప్పుడూ అనుకోలేదు. మొత్తం మీద మంచి గుర్తింపే తెచ్చుకోగలిగాను. మంచి పాత్రలు పోషించడం వల్ల ఈ స్థాయికి ఎదిగాను. నాలో రేగే భావనలను ఎప్పటికప్పుడు కవితలు వ్రాస్తున్నాను. ప్రేమ వుండే అది చాలా గొప్పది. భావాలకు అందనిది. ఎవరితో ప్రేమలో పడ్డారని మాత్రం అడగకండి. త్వరలో చెబుతానంది. కాని ఆమె ఓ యోగామాస్టర్‌తో కలిసి తిరుగుతున్న విషయం అందరికీ తెలిసినా పెళ్లి చేసుకొనే వరకు ఈ విషయాన్ని దాచాలని ప్రయత్నిస్తోంది.

## ఈ దేహం దేవుడిచ్చిన వరం



తెలుగమ్మాయి మేఘనానాయుడుకు తెలుగు చిత్రాల్లో అవకాశాలు రాకపోయినా హిందీ, తమిళ చిత్రాల్లో మాత్రం అవకాశాలు బాగానే వున్నాయి. అయితే ఈమెకు వస్తున్న పాత్రలన్నీ గ్లామర్‌వే. సినిమాల ద్వారా తనలోని అందాలను ఆమె ఆవిష్కరిస్తుందా అనే ప్రశ్నకు మేఘన నోటి నుంచి ఠక్కున సమాధానం వచ్చింది. గ్లామర్ హీరోయిన్‌గా పేరు తెచ్చుకోవడంపై నాకెలాంటి అభ్యంతరాలు లేవు. ఆ పేరు తెచ్చుకోవడానికి తగ్గ దేహం నాకు వున్నందుకు ఆనందిస్తా. సరైన ఆకృతి, బరువు, అందమైన కళ్లు అనేవి దేవుడిచ్చిన వరం. గ్లామర్ పాత్రలు చేయడానికి నేనెప్పుడూ సిద్ధమే. అలా అని, నేను గ్లామర్ పాత్రలు చేయడానికే పనికి వస్తానని ఎవరైనా అంటే మాత్రం నాకు కోపం వస్తుంది. తమిళంలో చేస్తున్న వైదీశ్వరన్, హిందీలో చేస్తున్న రివాజ్ సినిమాలు తన ప్రతిభను నిరూపిస్తాయంది.

## మంచి మొగుడు కావాలి



మాజీ విశ్వసుందరి సుస్మితాసేన్ ఈ పోటీల్లో పాల్గొనను ఖరీదైన డిజైనర్ కాస్ట్యూమ్స్ కొనలేని స్థితి నుంచి స్వయంగా భారీ వ్యాపారాలు నిర్వహించే స్థాయికి ఎదిగింది. ముగ్గురు ప్రేమికుల్ని మార్చినా, ఓ పాపను దత్తత తీసుకొని ధైర్యంగా పెంచుతున్నా ప్రతి విషయాన్ని కుండబద్దలు కొట్టినట్లు మాట్లాడడం ఆమె నైజం. కొన్ని విషయాలలో తప్పనిసరిగా అబద్ధాలు చెప్పాల్సి వస్తుంది. ఆ సమయంలో దేవుడు క్షమిస్తాడా అనే భావన కలుగుతుంది. ఎటువంటి లక్షణాలు వుండే మగవాడు మీకు నచ్చుతారంటే; కళ్లు బావుండాలి. తెలివిగల వాడై వుండాలి. సున్నిత మనస్కుడై వుండాలి. ఆధ్యాత్మిక అంశాల పట్ల అభిరుచి కలిగి వుండాలి. నాకు పెద్ద కోరికలు లేవు. నచ్చిన విధంగా సిగ్గుపడకుండా జీవించాలనీ, కలల కుటీరాన్ని నిర్మించుకొని, పెద్ద పదవను సొంతం చేసుకోవాలంది.

ఏ దేశ మేగినా
ఎంతెత్తు కెదిగినా
జన్మభూమిని
'జమీన్‌రైతు'ను
మరవక పోవడం
నెల్లూరీయుల
సాంప్రదాయం



జమీన్‌రైతు

పాఠకులకు ప్రత్యేక కానుక

NIPPO Radium Torch

డెబ్బయ్ ఎనిమిదేళ్లుగా 'జమీన్‌రైతు'ను తమ అభిమాన పత్రికగా ఆదరిస్తున్న పాఠకులకు ఈ కొత్త సంవత్సరంలో కొంగ్రొత్త కానుకగా నిప్పో రేడియం టార్చ్‌లైట్ అందిస్తున్నాము. 1-1-2007 నుండి 30-4-2007 మధ్య సంవత్సర చందా చెల్లించిన వారందరికీ ఈ కానుక అందుతుంది!

చందా చెల్లించిన వెంటనే రశీదుతో పాటు కానుక అడిగి తీసుకోండి. ఇతర ప్రాంతాల నుంచి ఎం.ఓ. లేదా డి.డి. (చెక్కులు స్వీకరించబడవు) ద్వారా చందా పంపేవారు మా కార్యాలయానికి వచ్చి కానుక స్వీకరించాలి. కానుకను పోస్టులో పంపడం సాధ్యం కాదు.

సంవత్సర చందా రూ.200

జమీన్‌రైతు, వెంకటరమణ హోటల్ మిద్దెపైన, పొగతోట, నెల్లూరు - 524 001.

సాహసోపేత వార్తా చిత్రిక - జమీన్‌రైతు వారపత్రిక



నెల్లూరు టౌన్‌హాల్‌లో జరిగిన ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ సమావేశంలో జస్టిస్ అన్సారీ చిత్రపటానికి పూలమాల వేస్తున్న హైకోర్టు సీనియర్ జడ్జి బిలాల్ నజ్కీ. ప్రక్కన హైకోర్టు న్యాయవాది పద్మనాభరెడ్డి, అనంతరామయ్య, సైదా.



తెలుగుదేశం వత్రోత్సవ సంబరాలలో పార్టీలోని మహిళలకు నిర్వహించిన వంటల పోటీలలో తాళ్లపాక అనూరాధ చేపల పులుసు తయారీని ఆసక్తిగా చూస్తున్న చంద్రమోహన్‌రెడ్డి.









Edited, Printed and Published by N. Dolendra Prasad. Ph: 091-861-2327354, Offset Printing at Zaminryot Press, Nellore.